www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సోల్లేటి గోవర్ధనాచారి
యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.
9848246781

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | సోమవారం 02 ఫిబ్రవరి 2026 | వెల: రూ.5/ | పేజీలు: 08 | సంపుటి:01 సంచిక: 248

# రూ.53.5లక్షల కోట్ల బడ్జెట్



మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుదల

140కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం

బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రధాని మోడీ వ్యాఖ్య

-2లో





-2లో

అద్భుత అవకాశాలకు ఈ బడ్జెట్ ఒక రహదారి. వికసిత్ భారత్-2047కు బలమైన పునాదిగా నిలుస్తుంది. దేశం ప్రయాణిస్తున్న సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌కు నూతన వేగం, నూతన శక్తి లభించడం తథ్యం. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి రోడ్‌మ్యాప్‌గా తోడ్పడుతుంది. దేశ ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను కచ్చితంగా తీరుస్తుంది. మన పరిశ్రమలు లోకల్ నుంచి గ్లోబల్ స్థాయికి ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుంది"

వికసిత బారత్ దిశగా అడుగులు

స్థిరంగా భారతదేశ ఆర్థిక ప్రయాణం

ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నాం

మూడు కర్తవ్యాలు లక్ష్యంగా సాధనే లక్ష్యం

ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ రేటు ఆకాంక్ష

బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు

కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు

200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూత

మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల నిర్మాణం

మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు

- 2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా
- మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు
- రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా
- 2047 నాటికి సమగ్రాభివృద్ధితో వికసిత్ భారత్ లక్ష్యం
- కేంద్రబడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు





-2లో

## సంక్షోభాలపై దృష్టి పెట్టని బడ్జెట్

ఎదురుదెబ్బలు తగులుతున్నా ఎదుర్కొనే మార్గం లేదు

బడ్జెట్ ప్రతిపాదనలపై రాహుల్ విమర్శలు



ప్రభాకర్‌రావు సర్వీసు మూడేళ్ల పొడిగింపులో

# మతలబేంటి?

**ఉద్యోగ విరమణ అనంతరం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఆయనే ఎందుకు!**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను విచారించిన సిట్**

**పోలీస్ శాఖ ప్రతిపాదన మేరకే జరిగిందన్న మాజీ సీఎం**

హైదరాబాద్: ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారించే ప్రక్రియ ఆదివారం ఉత్కంఠ పరిణామాల మధ్య కొనసాగింది. భారాస శ్రేణుల ఆందోళనల నడుమ.. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలోనే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆయన్ని విచారించింది. మధ్యాహ్నం 3 గంటలకు మొదలైన విచారణ నాలుగున్నర గంటల సేపు సాగింది. విచారణ క్రమంలో సిట్ పలు ప్రశ్నలు అడిగి కేసీఆర్ వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ముఖ్యంగా ఈ కేసులో నిందితులు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావుల పునర్నియామకాలతోపాటు ప్రణీత్‌రావు పదోన్నతి గురించి కేసీఆర్‌ను అడిగినట్లు తెలిసింది. ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ప్రభాకర్‌రావును కొనసాగించాల్సిన అవసరంపై ప్రశ్నించినట్లు సమాచారం. ఎవరినైనా పునర్నియమిస్తే సాధారణంగా రెండేళ్లకే అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ప్రభాకర్‌రావుకు మాత్రం మూడేళ్లు పొడిగింపు ఇవ్వడం వెనక మతలబేంటి..? అంతటితో ఆగకుండా అసాధారణరీతిలో ఆయననే ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమించాల్సిన అవసరమేంటి?.. అర్హత లేకున్నా ఆయననే చట్టబద్ధమైన ఇంటర్‌సెప్షన్(ఎల్ఐ)కు డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడానికి కారణమేంటి.. లాంటి ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. ఫోన్ అక్రమట్యాపింగ్‌లో ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడు కావడంతో ఈ కారణాలన్నీ కుట్రకోణాన్ని సూచిస్తున్నాయి కదా..! అని ఆరా తీసినట్లు సమాచారం. అలాగే 2007 ఎస్పై బ్యాచ్‌లో మరెవరికీ లేకుండా ఒక్క ప్రణీత్‌రావుకు మాత్రమే డీఎస్పీగా పదోన్నతి కల్పించాల్సిన అవసరమెందుకొచ్చింది..? అని అడిగినట్లు సమాచారం. ఈ క్రమంలో వాటికి సంబంధించి పోలీస్‌శాఖ నుంచే ప్రతిపాదన వచ్చిందని కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది.

అలాగే భారాసకు కోట్ల రూపాయల విరాళాలు ఎలక్ట్రానిక్ బాండ్ల రూపంలో వచ్చాయని..

అలా ఇచ్చిన వారి ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఉండటంలో మతలబేమిటని ప్రశ్నించి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ నుంచి హై స్పీడుగా..

**తెలుగు రాష్ట్రాల్లోని నగరాలు, పట్టణాల మధ్య రాకపోకలు వేగవంతమవుతాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ ప్రతిపాదిత ఎలైన్‌మెంట్‌లో తెలంగాణలో స్టాపేజీలు కర్నూలుకు గంట..**



**చెన్నై, బెంగళూరు, ముంబయి వంటి నగరాలకు 350 కి.మీ. వేగంతో ప్రయాణం**

**మూడు వైపులా హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రకటించిన కేంద్రం**

హైదరాబాద్: అత్యాధునిక, అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైళ్లు అనగానే చైనా, జపాన్‌లనే గుర్తుచేసుకుంటాం. కొన్నేళ్లలో భారతదేశం పేరు కూడా ఈ జాబితాలో చేరనుంది. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్‌ల మధ్య హైస్పీడ్ కారిడార్ నిర్మాణ పనులు జరుగుతుండగా.. ఇప్పుడు ఏకంగా ఏడు హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుల్ని మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించింది. ఈ హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్‌లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం కేంద్ర బిందువుగా మారనుంది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో మూడు ఇక్కడి నుంచే ప్రారంభం కానుండటం విశేషం. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణె నగరాలకు ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఇవి కార్యరూపం దాల్చితే రవాణా ఆధారిత అభివృద్ధి పరుగులు పెట్టే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని నగరాలు, పట్టణాల మధ్య రాకపోకలు వేగవంతమవుతాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ ప్రతిపాదిత ఎలైన్‌మెంట్‌లో తెలంగాణలో స్టాపేజీలు కర్నూలుకు గంట.. అమరావతికి 75 నిమిషాలుదేశంలో వేగవంతమైన రైలు ప్రయాణం కోసం రాజధాని, శతాబ్ది, తాజాగా వందేభారత్ రైళ్లు వచ్చాయి. వందేభారత్ సీటింగ్ రైళ్ల గరిష్ఠ వేగం 150 కి.మీ. కాగా త్వరలో ప్రవేశపెట్టనున్న స్లీపర్ రైలుకు ఇటీవల ట్రయల్ రన్ నిర్వహించగా 180 కి.మీ. వేగం అందుకుంది. దేశ రైలు చరిత్రలో ఇదే అత్యధిక వేగం. హైస్పీడ్ కారిడార్ రైలు ప్రాజెక్టులను 350 కి.మీ. వేగాన్ని తట్టుకునేలా డిజైన్ చేస్తున్నారు.

# భగ్గుమన్న గులాబీ దళం



-2లో

**కేసీఆర్‌పై సిట్ విచారణకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు**

**రాష్ట్రవ్యాప్తంగా భారాస శ్రేణుల బైక్ ర్యాలీలు, రాస్తారోకోలు**

**ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనం**

**పలు చోట్ల ఉద్రిక్తత**

సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా రాస్తారోకోలు చేశారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశారు. మోటార్ సైకిల్ ర్యాలీలు చేపట్టారు. నల్లజెండాలు ధరించి నినాదాలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్ వద్దకు భారీగా భారాస నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి.. నినాదాలు చేశారు.

## తెలంగాణకు నిరాశ మిగిల్చిన బడ్జెట్



-2లో

ఆశించిన కేటాయింపులు ఇవ్వని కేంద్రం

బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి మండిపాటు

ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నారు.

మూసీ ప్రక్షాళన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసినా సాయం అందలేదన్నారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినా...టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి న్యూజిలాండ్ ట్రైబ్స్ కూడా వచ్చారని.. కానీ, కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు.

# రూ.53.5 లక్షల కోట్ల బడ్జెట్



న్యూఢిల్లీ: భారతదేశ ఆర్థిక ప్రయాణం స్థిరంగా సాగుతోందని, యువశక్తి కేంద్రంగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామని, గ్లోబల్ మార్కెట్లతో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. లోక్ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్ సభలో 2026-27 బడ్జెట్ గురించి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్.. మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు.. కాగా.. 2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా వేశారు. 2027లో రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా వేశారు. ప్రభుత్వానికి బాసటగా నిలుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మూడు కర్తవ్యాలను లక్ష్యాలుగా ప్రకటించారు. ప్రజల ఆశయాలను అందుకోవడమే తమ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలతో ఎన్నో కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలియ జేశారు. ఈ బడ్జెట్ ను యువశక్తి బడ్జెట్‌గా అభివర్ణించారు. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నామని, రైతులు, దళిత, ఆదివాసీ సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నారు. మూడు కర్తవ్యాలను స్ఫూర్తిగా తీసుకుని కర్తవ్యభవన్‌లో రూపొందించిన బడ్జెట్ ఇదంటూ పేర్కొన్నారు.నిర్మాణాత్మక సంస్కరణలతో ఈ కార్యవ్యాలను సాధిస్తామని, ఇది యూనిక్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ ఉంటుందని అన్నారు. కర్తవ్యం1: సమ్మిళిత ఆర్థిక వృద్ధి. కర్తవ్యం 2: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం 3: సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని తెలిపారు. బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు, ఎపి, ఒడిశా, తమిళనాడు, కేరళలో గనుల కారిడార్, మూడు డెడికేటెడ్ కెమికల్ పార్క్‌ల నిర్మాణం చేపడుతామని, ప్రస్తుతమున్న ఎన్ఐపిఇఆర్ఎస్ ఆధునీకరించడంతో పాటు దేశంలో రెండు హైటెక్ టెక్నాలజీ రూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు, దేశంలో కొత్తగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కులు, సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు, జౌళి రంగానికి కేంద్ర బ్జడెట్‌లో చేయూతనివ్వడంతో పాటు మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం చేపడుతామని నిర్మలా సీతారామన్ స్పష్టం

చేశారు. సెమీ కండక్టర్ మిషన్ 2.క్ష ప్రారంభిస్తామని, త్వరలో నేషనల్ ÷బైర్ స్కీమ్ ప్రారంభం, టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి కొత్త పథకం, దేశంలో కొత్త మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళల ప్రోత్సాహానికి పథకం ఏర్పాటు చేస్తామని, అత్యంత నాణ్యత కలిగిన క్రీడా వస్తువుల తయారీకి పథకం ఉంటుందని, 200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూతనిస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించడంతో పాటు ఎస్ఎంఇ రంగానికి రూ.10 వేల కోట్లు ఇస్తామని, మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని, ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నగరాలే దేశ గ్రోత్ ఇంజిన్లు అని, రెండో, మూడో స్థాయి నగరాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పాట్నా, వారణాసిల్లో షిప్ రిపేర్ ఎకోసిస్టమ్, ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ల అభివృద్ధితో పాటు ముంబై- పుణెళి, పుణెళి-హైదరాబాద్, హైదరాబాద్- చెన్నై రూట్లలో హైస్పీడ్ రైల్ కారిడార్లు నిర్మించడంతో పాటు ఢిల్లీ-వారణాసి, వారణాసి- సిలిగురి మార్గాల్లో హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశంలో ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచి సుస్థితర ఆర్థికాభివృద్ధి సాధించడం. మొదటి కర్తవ్యంలో భాగంగా ఈ ఆరు రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ఏడు వ్యూహాత్మక, నిర్దేశిత రంగాల్లో ఉత్పాదతక ను వేగవంతం చేయడం, పారిశ్రామిక రంగాన్ని పునరుజ్జీవింపజేయడం వంటివి ప్రధానంగా ప్రస్తావించారు. వికసిత్ భారత్ థీమ్‌గా బడ్జెట్ ఉందన్నారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ మాదిరిగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉపాధి, వృద్ధిని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం ఎంతో చేసిందని నిర్మలా సీతారామన్ అన్నారు. 2025లో 350కి పైగా సంస్కరణలు ప్రారంభించినట్లు చెప్పారు. కొన్ని వస్తువులకు పన్నుల మినహాయింపులు, తగ్గింపును ప్రకటించారు. దీంతో పలు వస్తువుల ధరలు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువుల ధరలు మాత్రం మరింత పెరగనున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ఊతం. దీర్ఘకాలిక ఇంధన భద్రత, స్థిరత్వం వంటివి ప్రతిపాదించారు. టెక్ టూల్ రూమ్స్ ఏర్పాటు, పరిశ్రమలకు విద్యాసంస్థల అనుసంధానం

మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు. 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం. టెక్స్‌టైల్ రంగం కోసం వచ్చే ఐదేళ్లకు రూ.10వేల కోట్లు. జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ రూ.10వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయో ఫార్మా శక్తి పథకం. ఫార్మా విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో మూడు కొత్త విద్యా సంస్థల స్థాపన. రెడో కర్తవ్యం.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించి సుసంపన్న భారత్ దిశగా అడుగులు వేసేలా భాగం చేయడం. ఈ దిశగా ఇప్పటికే అడుగులు పడినట్లు తెలిపారు. గత పదేళ్ల కాలంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం, సంస్కరణల కారణంగా సుమారు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడించారు. ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో మెడికల్ టూరిజం సర్వీసులు.

## బడ్జెట్ ప్రతిపాదనలతో మార్కెట్ షేక్

భారీ అస్థిరతకు లోనైన భారత మార్కెట్లు




న్యూఢిల్లీ: బడ్జెట్‌వేళ.. దేశీయ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. కేంద్రం.. బడ్జెట్ 2026 ప్రవేశపెట్టిన ఈ చారిత్రాత్మక ఆదివారం నాడు భారత స్టాక్ మార్కెట్లు భారీ అస్థిరతకు లోనయ్యాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ.. బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి ఇన్వెస్టర్లు ఒక్కసారిగా అమ్మకాలకు మొగ్గు చూపడంతో మార్కెట్లు ఒక్కసారిగా నేలకు దిగాయి. నూతన బ్జడెట్‌లో కంపెనీల బైబ్యాక్‌పై పన్ను విధించడం సహా ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌ను పెంచడం మార్కెట్ల పతనానికి కారణమైంది.కానొక దశలో 2400 పాయింట్లకు పైగా పతనమై 80వేల దిగువకు చేరిన సెన్సెక్స్.. చివరకు 1546 పాయింట్లు పతనమై 80,722 వద్ద స్థిరపడింది. 495 పాయింట్ల భారీ నష్టాన్ని చవిచూసిన నిఫ్టీ.. 24,119 వద్ద ముగిసింది. బడ్జెట్ నేపథ్యంలో ఆదివారం అయినప్పటికీ పనిచేసిన మార్కెట్లు.. మదుపర్లకు బ్లాక్‌సండేను మిగిల్చాయి. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజున సెన్సెక్స్, నిఫ్టీలు ఇంత భారీ స్థాయిలో పతనమవడం గత ఆరేళ్లలో ఇదే తొలిసారి. బడ్జెట్ ప్రసంగానికి ముందు ఎ÷-లాట్‌గా ట్రేడైన సూచీలు.. మధ్యలో సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్(ఎస్‌టీటీ) ప్రస్తావన రావడంతో మెల్లగా నష్టాల్లోకి జారుకున్నాయి. తాజా బడ్జెట్‌లో ఎస్‌టీటీని 0.02 నుంచి 0.05 శాతానికి పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది.ఎస్‌టీటీని పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించడంతో బ్రోకరేజీ కంపెనీల షేర్లు అమ్మకాల

ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో 18 శాతం వరకు ఆయా కంపెనీల షేర్లు ఒక్కసారిగా పతనమయ్యాయి. బీఎస్ఈలో మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ షేర్లు 18.08 శాతం మేర పడిపోయి.. రూ.2,068కి చేరింది. గ్రో మాతృ సంస్థ బిలియన్ బ్రెయిన్ గ్యారెజీ వెంచర్స్ షేర్లు 13 శాతం మేర క్షీణించి రూ.154కు చేరాయి.

ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ 10.4 శాతం పతనమై రూ.296.10కి చేరింది. ఏంజెల్ వన్ స్టాక్ కూడా 11.84 శాతం మేర నష్టపోయి రూ.2,237.95కి పడిపోయాయి.

## ద్రవ్యలోటును 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యం

పన్ను వసూళ్లు రూ.28.70 లక్షల కోట్లుగా అంచనా

మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు

వివిధ రంగాలకు కేటాయింపులు

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతేడాదితో పోలిస్తే ద్రవ్యలోటు 0.1 శాతం తగ్గినట్టు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే రాబోయే ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లు రూ.28.70 లక్షల కోట్లు అని అంచనా వేశారు.ఇక, మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు అని పేర్కొన్నారు. 2026-27బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత కేటాయించారంటే రక్షణ రంగానికి కేటాయింపుల పెరిగాయి. రవాణా రంగం - రూ.5,98,520 కోట్లు,రక్షణ రంగం - రూ.5,94,585 కోట్లు,గ్రామీణాభివృద్ధి - రూ.2,73,108 కోట్లు, హోంశాఖ - రూ.2,55,234 కోట్లు,వ్యవసాయం - రూ.1,62,671 కోట్లు,విద్యా రంగం - రూ.1,39,289 కోట్లు,ఇంధన రంగం - రూ.1,09,029 కోట్లు,ఆరోగ్య రంగం - రూ.1,04,599 కోట్లు,పట్టణాభివృద్ధి - రూ.85,522 కోట్లు, కామర్స్ అండ్ ఇండస్ట్రీ - రూ.70,296 కోట్లు,సోషల్ వెల్ఫేర్ - రూ.62,362 కోట్లు సైంటిఫిక్ డెవలప్‌మెంట్ - రూ.55,756 కోట్లు,ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ - రూ.45,500 కోట్లు,విదేశీ వ్యవహారాలు - రూ.22,119 కోట్లు,ఫైనాన్స్ - రూ.20,649,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి - రూ.6,812 కోట్లు కేటాయించారు.

## మహిళలు, యువత, రైతులకు వ్యతిరేకం

**బెంగాల్‌కు కేటాయింపులను పట్టించుకోని కేంద్రం**

**బడ్జెట్‌పై మండిపడ్డ మమతా బెనర్జీ**



**కోల్‌కతా:** మహిళలు, యువత, రైతులకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ తో సామాన్యులకు ప్రయోజనమేమీ లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. కేంద్ర బ్జడెట్-2026పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టించిందని, బెంగాల్‌కు రావాల్సిన నిధుల వాటాను నిలిపివేసిందని అన్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనాలు చేకూర్చడానికి బదులుగా కొత్త ఆర్థిక కారిడార్ల పేరుతో పచ్చి అబద్దాలు చెబుతోందని, మాటల గారడీకి పాల్పడిందని తప్పుపట్టారు. బడ్జెట్‌లో కేంద్రం ప్రస్తావించిన ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటికే చేపట్టామని, మూడు కారిడార్లంటూ కేంద్రం చెబుతున్నవన్నీ అబద్దాలేనని అన్నారు. పురులియాలో జంగల్ మహల్ జంగల్ సుందరి ప్రాజెక్టును మమతా బెనర్జీ ప్రస్తావిస్తూ, కేంద్రం నుంచి సపోర్ట్ లేకుండానే ఈ ఎకనామిక్ కారిడార్‌ను రూ.72,000 కోట్ల పెట్టుబడితో ఎ÷-లాన్ చేశామని తెలిపారు. బెంగాల్ నుంచి పెద్దమొత్తంలో పన్నులను కేంద్రం వసూలూ చేస్తూ రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయడంలో మాత్రం విఫలమైందని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. 'బెంగాల్‌కు వాళ్లు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. జీఎస్‌టీ అంటూ వాళ్లు మా సొమ్ములు తీసుకుంటూ మాకు డబ్బులు ఇస్తున్నట్టుగా చాలా పెద్ద మాటలు చెబుతున్నారు. అది ముమ్మాటికీ మా సొమ్మే' అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పశ్చిమ బెంగాల్‌కు రూ.2 లక్షల కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉన్నాయని, తమకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను కేంద్రం నిలిపివేసిందని చెప్పారు. దేశ ఆర్థిక, రాజ్యాంగబద్ధ, సమాఖ్య వ్యవస్థను కేంద్రం ధ్వంసం చేస్తోందని, ఈ రకంగా ప్రభుత్వాన్ని నడిపే నైతిక అధికారాన్ని కేంద్రం కోల్పోయిందని మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు.

## మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుదల



న్యూఢిల్లీ:కేంద్ర బడ్జెట్ 2026 -27 పై ప్రధాని మోదీ స్పందించారు. ఈ పద్దు 140 కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య సమతూకం పాటించారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రశంసలు కురిపించారు. వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశనర చేస్తుందని, ఇది చరిత్రాత్మక బ్జడెట్ అని కొనియాడారు. బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశారు. 2047 మిషన్ లక్ష్యాల అనుగుణంగా ఈ బడ్జెట్ ఉంది. త్వరలో ఇండియా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది' అని చెప్పారు. ప్రభుత్వ సంస్కరణల అజెండాను రీఫామ్ ఎక్స్‌ప్రెస్‌గా పిలిచిన మోదీ ఆ ఎక్స్‌ప్రెస్‌కు బ్జడెట్ కొత్త శక్తిని అందించిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తాయన్నారు.

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు

అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ కొనియాడారు.

## సంక్షోభాలపై దృష్టి పెట్టని బడ్జెట్



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్ష నేతల పెదవి విరచారు. దేశంలో యువతకు ఉద్యోగాలు లేవు. తయారీ రంగం పతనమవుతోంది. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రపంచ దేశాల నుంచి ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఈ సంక్షోభాల గురించి బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన లేదు. దేశంలో వాస్తవ సమస్యలను కేంద్రం పట్టించుకోవట్లేదని విపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్ అని ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు. 'యువతకు ఉద్యోగాలు లేవు, కుంగుతున్న తయారీ రంగం, పెట్టుబడులను వెనక్కు తీసుకుంటున్న ఇన్వెస్టర్లు, సంక్షోభంలో రైతాంగం, అంతర్జాతీయ సంక్షోభాలతో ఎదురవుతున్న ముప్పు.. వీటన్నిటినీ బ్జడెట్‌లో పట్టించుకోలేదు. ఇది తప్పులు సరిదిద్దుకోలేని బడ్జెట్, దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బ్జడెట్' అని ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా బడ్జెట్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది. బడ్జెట్ నిస్సారంగా ఉందని కామెంట్ చేసింది. బడ్జెట్ మొత్తాన్ని ఇంకా చదవాల్సి ఉన్నప్పటికీ 90 నిమిషాల బడ్జెట్ ప్రసంగాన్ని గమనిస్తే ఇది అంచనాలను అసలేమాత్రం అందుకోలేదనే చెప్పాలి. పూర్తి నిస్సారంగా ఉంది. బ్జడెట్‌లో పారదర్శకత లోపించింది. ముఖ్య పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు' అని కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించారు.

## తెలంగాణకు నిరాశ మిగిల్చిన బడ్జెట్

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిరాశకు గురి చేసిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈసారి బ్జడెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నారు. బయోఫార్మాపై ఫోకస్ చేశారని.. దాంట్లో కూడా తెలంగాణను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ లాంటి కంపెనీని హైదరాబాద్‌లో పెట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్న భట్టి.. కెమికల్ పార్క్‌లో కూడా హైదరాబాద్‌కు చోటు దక్కలేదని విమర్శించారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ కేంద్రం.. . దానిని కూడా ముంబయికి తరలించారని, తెలంగాణ రాష్ట్రం ఏం తప్పు చేసిందని భట్టి ప్రశ్నించారు. రీజినల్ మెడికల్ హబ్ అని మెన్షన్ చేసినా... అందులో కూడా తెలంగాణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసినా సాయం అందలేదన్నారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినా...టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదన్నారు. సమ్మక్క. సారలమ్మ దర్శనానికి న్యూజిలాండ్ ట్రైబ్స్ కూడా వచ్చారని.. కానీ, కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. బ్జడెట్‌లో జరిగిన అన్యాయంపై రాజకీయాలకు అతీతంగా.. రాష్ట్రంలోని ఎంపీలు అందరూ కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని పేర్కొన్నారు.

## భగ్గుమన్న గులాబీ దళం

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా..భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా భారాస శ్రేణులు ఆదివారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా రాస్తారోకోలు చేశారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశారు. మోటార్ సైకిల్ ర్యాలీలు చేపట్టారు. నల్లజెండాలు ధరించి నినాదాలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్ వద్దకు భారీగా భారాస నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి.. నినాదాలు చేశారు. హైదరాబాద్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. నందినగర్‌లోని కేసీఆర్ నివాసం వద్దకు వెళ్లబోయిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. నిరసనగా నల్ల జెండాలతో ఆందోళన చేపట్టారు. రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణభవన్‌లో సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, తలసాని, మధుసూదనాచారి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఖమ్మంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు వెళ్తున్న భారాస నేత, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులుహైదరాబాద్‌లోని బాలాపూర్ చౌరస్తాలో, మీర్‌పేటలో చేపట్టిన నిరసనల్లో మాజీ మంత్రి సబితారెడ్డి పాల్గొన్నారు. పెద్ద అంబర్‌పేటలో జాతీయ రహదారిపై ధర్నాతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భారాస విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌ను ముట్టడించగా.. పోలీసులు అరెస్టు చేశారుసిరిసిల్లలో భారాస నేతలు, కార్యకర్తలు..సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాలు జరిగాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో బైక్ ర్యాలీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల ఊరేగింపులతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు.వరంగల్ చౌరస్తాలో రోడ్డుపై నిరసన వ్యక్తంచేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్ సహా పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు రాస్తారోకో చేశారు.ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ల నేతృత్వంలో నల్ల జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు.మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నేతృత్వంలో కార్యకర్తలు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేసేలా బడ్జెట్

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ రూపకల్పన చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన దిల్లీలో విలేకర్లతో మాట్లాడారు. రైతులకు అండగా నిలిచేందుకు ఎరువుల రాయితీని కేంద్ర ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఎరువులపై రాయితీ వల్ల తెలంగాణ రైతులు కూడా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ గతేడాది కంటే ఈసారి పెరిగిందన్నారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌కు లబ్ధి కలిగే పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఒక్కో బాలికల హాస్టల్‌ను కేంద్రం ఏర్పాటు చేయనుంది. తెలంగాణలోని 33 జిల్లాలకు బాలికల హాస్టళ్లు మంజూరు అవుతాయి. డేటా సెంటర్లకు ఉపయోగపడే నిర్ణయాన్ని మోదీ సర్కారు తీసుకుంది. డేటా సెంటర్లకు ఇచ్చే ప్రోత్సాహం వల్ల తెలంగాణకూ లాభం. విదేశీ విద్య కోసం వెళ్లే విద్యార్థులపై ఉండే పన్నును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించారు. విదేశీ విద్యపై పన్ను తగ్గించటం వల్ల తెలుగు విద్యార్థులకు ఎంతో మేలు. రైల్వే బ్జడెట్‌ను రూ. 2.77 లక్షల కోట్లకు పెంచింది. రాష్ట్రానికి మూడు హైస్పీడ్ రైళ్లు రానున్నాయి.

## విదేశీ విద్యకు వెళ్లే వారికి ఊరట

టాక్స్ కలెక్టడె ఎట్ సోర్స్‌ను 2శాతానికి తగ్గింపు

న్యూఢిల్లీ:విదేశీ విద్యా నిధుల ప్రవాహం తగ్గుముఖం పడుతున్న తరుణంలో కేంద్ర బడ్జెలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రతిపాదనలు చేశారు. విదేశాల్లో చదువుకోవాలనే భారతీయ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట కల్పించే ప్రకటన చేశారు. సరళీకృత చెల్లింపు పథకం కింద విదేశాలకు పంపే విద్యా నిధులపై టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్‌ను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. విదేశీ విద్యతో పాటు వైద్య అవసరాల కోసం పంపే నిధులపై గతంలో 5శాతం టీసీఎస్ ఉండగా.. దాన్ని 2శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపారు. తాజా ప్రతిపాదనతో రూ.10లక్షల కన్నా ఎక్కువ మొత్తాన్ని విదేశాలకు పంపేవారికి ప్రయోజనం చేకూరనుంది. తాజా ప్రతిపాదనలతో విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులు ఇకపై తక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలపై తక్షణ నగదు భారం తగ్గుతుంది. జర్మనీ వంటి దేశాలకు వెళ్లే వారికి దీనివల్ల ఎక్కువ ప్రయోజనమని చెప్పొచ్చు. ఎందుకంటే.. జర్మనీలో విద్యకోసం వెళ్లే విద్యార్థులు అక్కడి 'బ్లాక్డ్ అకౌంట్'లో దాదాపు ?12 లక్షలకు పైగా జమ చేయాల్సి ఉంటుంది. గతంలో 5? ÷అ÷ా ఉండేది, ఇప్పుడు అది 2శాతానికి తగ్గించడంతో విద్యార్థులకు కొన్ని వేల రూపాయల మేర ఆదా కానుంది.

## వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు

### ఎన్నికల సంఘానికి పెరిగిన కేటాయింపులు

### 25.33 శాతం పెరిగిన నిధుల కేటాయింపు

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఆదివారంనాడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఎన్నికల కమిషన్ కు నిధుల కేటాయింపు 25.33 శాతం పెరిగింది. 2025-26లో రూ.304.98 కోట్లుబడ్జెట్‌లో కేటాయించగా, 2026-27 బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని రూ.382.22 కోట్లకు పెంచారు. ఎన్నికల సంఘానికి కేటాయించిన నిధుల్లో రూ.367.69 కోట్లు ఎన్నికల సంబంధిత వ్యయం కాగా, తక్కిన మొత్తాన్ని పరిపాలన, నిర్వహణా ఖర్చులకు వెచ్చిస్తారు. రాబోయే రెండేళ్లలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ప్రస్తుతం రెండో విడత ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోంది. ఈ పక్రియలో అధికార బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కై పెద్దఎత్తున ఓటర్లను తొలగిస్తున్నారంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్న నేపథ్యంలో ఈసీకి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు 25 శాతం పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్,ద

అస్సాం, కేరళ రాష్ట్రాల్లోఅసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో ఎన్నికలు ఉంటాయి. ఎన్నికల కమిషన్‌కు కేంద్రం కేటాయించిన నిధులను సాంకేతికత, ఎన్నికల నిర్వహణ, ఓటర్ల అవగాహన తదితర కార్యక్రమాల కోసం వినియోగిస్తారు. ఈవీఎంలు, వీవీపాట్ యంత్రాల ఆధునీకరణ, పోలింగ్ కేంద్రాల భద్రతకు కూడా ఈ నిధులు వెచ్చిస్తారు.

# 33/11ఖఎ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి.1 ( వార్తా వేదిక సూర్య):-**

పీఏ పల్లి మండలంలోని ఎల్లాపురం (పెద్దగట్టు) గ్రామంలో 2కోట్ల 50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 33/11ఖఎ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు.
ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం కావడంతో పిఎ పల్లి పెద్దగట్టు పరిసర గ్రామాలకు స్థిరమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుంది. వ్యవసాయం, గృహోపయోగం, చిన్నపాటి పరిశ్రమలు అన్నీ దీనివల్ల లాభపడతాయి. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుంది. రైతులు భూగర్భ జలాలను సాగు కోసం సులభంగా వినియోగించుకునేలా, విద్యార్థులు అడ్డంకులు లేకుండా చదువుకునేలా, గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనించేలా ఈ సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి సక్రమంగా మౌలిక వసతులు అందించడానికి కట్టుబడి ఉందని" ఎమ్మెల్యే అన్నారు
ఈ కార్యక్రమంలో విద్యుత్ సి ఈ బాలస్వామి,డిఈ బాల్య, ఏ డి ఈ సైదులు,కాంట్రాక్షన్ ఏడి దీప్తి, ఏఈ దేవుజీ నాయక్, ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ పీఏపల్లి మాజీ ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడియ నాయక్ నల్లగొండ పార్లమెంటరీ కోఆర్డినేటర్ ఎంఎస్ సిరాజ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి పీఏ పల్లి మాజీ సర్పంచ్ పాండు నాయక్ మాజీ సర్పంచ్ గొర్ల శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి నమ్మాపురం మాజీ ఎంపీటీసీ బుజ్జి శంకర్ నాయక్ గుడిపల్లి మాజీ ఎంపిటిసి చంద్రారెడ్డి గుడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి నమ్మాపురం సర్పంచ్ రమావత్ పద్మ నారాయణ నాయక్, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై తప్పుడు కేసులు బనాయించి,రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం



**దేవరకొండ ఫిబ్రవరి 1 ( వార్త వేదిక సూర్య):-**

రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారిపై తప్పుడు కేసులు బనాయించి,రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు ఆదివారం తెలంగాణ జాతి పిత, కోట్లాదిమంది ప్రజల ఆరాధ్యుడు గౌరవనీయులు కేసీఆర్ పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు నిరసనగా దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు.కేసీఆర్ పై సిట్ అధికారుల దర్యాప్తు ప్రభుత్వ దివాలకోరు తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.కేసీఆర్ ను ఎదుర్కోలేక కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగల్లా ఒక్కటై పనికి మాలిన చెత్త ఆరోపణలు చేస్తున్నారు.కెసిఆర్ పై లేని కేసును సృష్టించి ఈ ప్రభుత్వం తమ పబ్బం గడుపు కుంటున్నారు అని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే,ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకుఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు.ప్రజల తరపున గట్టిగా మాట్లాడుతున్నబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, మాజీ మంత్రి హరీష్ రావు ని, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ ని ఎదుర్కోలేక,ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని, చట్టం, న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి గౌరవం ఉందన్నారు.మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నీతిమాలిన పనులకు పాల్పడుతున్నారు.ఇది స్కీముల ప్రభుత్వం కాదు, స్కాముల ప్రభుత్వం ప్రజలు ఎప్పుడో గమనించారు అని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు.కేసీఆర్ పై సిట్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారు అని ఆయన అన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మా నాయకులపై లేని కేసులు పెట్టి డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తుంది ఈ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి పాల్వాయి స్రవంతి, నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, చింతపల్లి సుభాష్,గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్,జర్పుల లోక్య నాయక్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు

# కెసిఆర్ పై కుట్రపూరిత కేసులను వెంటనే ఎత్తివేయాలి

**దేవరకొండ ఫిబ్రవరి 1 ( వార్త వేదిక సూర్య ):-**



తెలంగాణ సాధకుడు, ఉద్యమ నాయకుడు, ప్రధాన ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) పైఫోన్ ట్యాపింగ్ అనే పేరుతోప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తూదుర్మార్గపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్నఅరాచక,నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా,కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురిచేస్తున్న నేపథ్యంలో ఆదివారం రోజున డిండి మండల కేంద్రం లో రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించిన అనంతరం జాతీయ రహదారి పై ర్యాలీ నిర్వహించి, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, రాఘవాచారి, గిరమోని శ్రీనివాస్ మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బలముల తిరుపతయ్య, రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, సర్య నాయక్, వెంకట్రామ్ రామావత్, తండు వెంకటయ్య గౌడ్, ఎండీ రషీద్,గంజి సురేష్, గుర్రం సురేష్, ఎండీ బాసీత్, గొడుగు శ్రీశైలం, సీమర్ల మల్లయ్య,పీర్ మహమ్మద్, పాలే సూరి, కటికర్ల రామ లక్ష్మయ్య, బలమూరి రామ లక్ష్మయ్య, బుష్పాక రామస్వామి, అంకల్,మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండలో గులాబీ గర్జన



**నల్లగొండ , ఫిబ్రవరి 1 (వార్తా వేదిక సూర్య )**



అక్రమ ఫోన్ టాపింగ్ కేసులో... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని సిట్ విచారణకు పిలవడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా.. తీవ్ర నిరసనలు, దిష్టిబొమ్మ దహనాలు పెద్ద ఎత్తున చేశాయి.. ఉదయం 9:00 గంటల నుండే నియోజకవర్గంలోని, అన్ని మండల కేంద్రాలు, అన్ని గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మలు దహనం చేశారు. నల్లగొండ నగరంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున, నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ మర్రిగూడ బైపాస్ రోడ్ నుండి, ఎన్టీఆర్ స్టాచ్యూ, శివాజీ నగర్, రామగిరి, బస్ స్టాండ్, నటరాజ్ టాకీస్ రోడ్డు, మీదుగా సాగర్ క్రాస్ రోడ్, పాతబస్తీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పాత కలెక్టర్ ఆఫీస్ ప్రకాశం బజార్ మీదుగా మైసయ్య విగ్రహం వద్దకు చేరుకోగా.. పోలీసులు ర్యాలీ ని గడియారం సెంటర్ వద్దకు పోకుండా అడ్డుకున్నారు. బైక్ పైన ఉన్న మాజీ సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ని.. పోలీసులు అత్యుత్సాహంతో దురుసుగా బైక్ పై నుండి లాగడంతో ఆ పెనుగులాటలో సోమ్మ సిల్లారు వెంటనే తేరుకొని రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు సర్ది చెప్పడం తో... అక్కడి తో ర్యాలీ ముగించి, గడియారం సెంటర్ మీదుగా వెళ్లిపోయారు. అంతకుముందు మీడియాతో మాట్లాడుతూ.. ఎం ఎల్ సి మాంకెన కోటిరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత అవమానకరంగా విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ కు పిలిచి తమ రాజకీయ కక్ష సాధిస్తుందని, కుట్రలు కుతంత్రాలతో... కక్ష సాధింపుచర్యలకు ఈ ప్రభుత్వం పాలు పడుతుందని ఇచ్చిన హామీలు నెర వేర్చలేక.. ముఖ్యమంత్రి పై మంత్రులపై తీవ్ర అవినీతి ఆరోపణలు స్కాములు.. బయటపడ్డప్పుడు.. డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతూ.. ప్రతిపక్ష నాయకుల పై ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ఇంకా ఈర్యాలీ లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,

రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ ఆర్వో శరణ్య రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదీరెడ్డి , అభిమన్యు శ్రీనివాస్, తండు సైదులు గౌడ్, బోనగిరి దేవేందర్ అయితగోని యాదయ్య దేప వెంకటరెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, మారగోని గణేష్, పెండం ధనుంజయ, కోంర్థ స్వరూప రేణుకాంబ, కత్తుల ఝాన్సీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ధర్నా, నిరసన కార్యక్రమం..

**దేవరకొండ ఫిబ్రవరి 1 ( వార్త వేదిక సూర్య ):-**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి, కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా ఇస్తున్న సిట్ నోటీసులకు నిరసనగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు., కొండమల్లేపల్లి మండల కేంద్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులుబిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి పాల్వాయి శ్రావతి రెడ్డి మాట్లాడుతూతెలంగాణ సాధకుడు, ఉద్యమ నాయకుడు, ప్రధాన ప్రతిపక్ష నేత, మన బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ.కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) పైఫోన్ ట్యాపింగ్ కేసు సిట్ విచారణ నోటీసులు అనే పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ దుర్మార్గపు పాలన అందిస్తూ రేవంత్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచక, నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా..బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ( కెటీఆర్ ) పిలుపు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు దేవరకొండ నియోజకవర్గం, కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ధర్నా నిరసన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడడం జరిగినది అందులో భాగంగా . కొండమల్లేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దసురునాయక్ ఆధ్వర్యంలో.మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో భారీ స్థాయిలో నల్ల జెండాలతో నిరసన ధర్నా కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, మాజీ సింగిల్ , డైరెక్టర్లు, స్థానిక నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున, హాజరై విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేసాని లింగారెడ్డి పెద్ది శెట్టి సత్యం రావుల వెంకటయ్య చింతకుంట్ల సర్పంచ్ వెంకన్న పంది హరికృష్ణ ఇస్లావత్ అభిషేక్ నాయక్ పేర్వాల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ లింగం యాదవ్ ఎలిమినేటి రాములు కృష్ణయ్య గుండాల రామస్వామి దోన్యాల మాజీ సర్పంచ్ గుండాల రామస్వామి భూతరాజు సైదులు వివిధ గ్రామాల నుండి వచ్చిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసినారు ఈవిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పేదల కొట్టి పెద్దలకు పంచే మోదీ బడ్జెట్ -- ఇది మోసాల పత్రం

**సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి ఫిబ్రవరి 01(వార్త వేదిక సూర్య)**



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మోదీ ప్రభుత్వం మాటలతో ప్రజలను మభ్యపెట్టి, చేతలతో ప్రజలను ముంచుతోందని, పేదల పొట్టలు కొట్టి పెద్దలకు పంచే విధానమే కేంద్ర బడ్జెట్‌గా మారిందని సిపిఎం మండల నాంపల్లి కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి తీవ్రంగా విమర్శించారు ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025--26 కేంద్ర బడ్జెట్ మరోసారి మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతను, కార్పొరేట్ అనుకూలతను తేటతెల్లం చేసిందని అన్నారు.ఈ బడ్జెట్ ప్రజల కోసం కాదు,ఉత్పత్తి వర్గాల కోసం కాదు,కార్మికులు--కర్షకులు--గ్రామీణ పేదల కోసం అసలు కాదు.

ఇది పూర్తిగా కార్పొరేట్ల కోసం రూపొందించిన లెక్కల మాయాజాలం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.బడ్జెట్ లెక్కల మోసం2025--26 బడ్జెట్‌లోమొత్తం వ్యయం: రూ. 50,65,345 కోట్లు అని ప్రకటించి,సవరించిన అంచనాల్లో: రూ. 49,64,842 కోట్లుకి తగ్గించి,ఇప్పుడు మళ్లీ: రూ. 53,47,315 కోట్లు అని ప్రకటించారు.గతంతో పోలిస్తే 6 శాతం పెరిగినట్లు చూపించినప్పటికీ,సవరించిన అంచనాలతో పోలిస్తే వాస్తవానికి 2 శాతం కోతే జరిగింది.సవరించిన అంచనాల పేరుతో

గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక సంక్షేమం వంటి రంగాల నుంచిరూ. 1,40,000 కోట్లకు పైగా కోతలు పెట్టారని ఆరోపించారు.ప్రధాన రంగాల్లో భారీ కోతలువిద్య: 1,28,650 1,21,949 కోట్లువైద్యం: 98,311 ??94,651 కోట్లువ్యవసాయం ఉ అనుబంధ రంగాలు: ?1,58,838 1,21,949 కోట్లుగ్రామీణ అభివృద్ధి: ?2,65,817 ? ?2,12,750 కోట్లుసామాజిక సంక్షేమం: 60,052 50,000 కోట్లుఅర్బన్ డెవలప్మెంట్: ?96,777 57,000 కోట్లుహౌసింగ్: ?52,000 ? 34,000 కోట్లుజల్ జీవన్ మిషన్ (గ్రామీణ మంచినీరు): 67,000 17,000 కోట్లుఇవే కాకుండా,అంగన్‌వాడీ: ?4,000 కోట్లు కోతఎస్సీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్: ?1,000 కోట్లు కోతఎస్టీ సంక్షేమం: ?2,500 కోట్లు కోతఇది అభివృద్ధి కాదు -- పేదల గొంతు కోయడమేఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులుకొత్త పనులు కల్పించడానికి కాదు,పాత బకాయిలు తీర్చడానికే సరిపోతున్నాయని అన్నారు.125 పనిదినాలు ఇస్తామని చెప్పిరూ. 95,000 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పడంప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.నిజంగా 125 రోజులు పని ఇవ్వాలంటే కనీసం రూ. 3 లక్షల కోట్లు అవసరమని తెలిపారు.

# రాందాస్ తండలో బెల్టు షాపులు, గుడుంబాపై ఉక్కుపాదం.. ఎమ్మెల్యే రాజాగోపాల్ రెడ్డి పిలుపుతో గ్రామస్థుల సంచలన నిర్ణయం

## గ్రామ సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్

**నాంపల్లి ఫిబ్రవరి 01:(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రాందాస్ తండా గ్రామాల్లో మద్యానికి బానిసలై కుటుంబాలు చితికిపోకూడదనే ఉద్దేశంతో, ఎమ్మెల్యే రాజాగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాందాస్ తండలో బెల్టు షాపులు, గుడుంబా నిషేధిస్తూ గ్రామస్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం ఉదయం గ్రామ కేంద్రంలోని బోండ్రాయి వద్ద సర్పంచ్ మెగావాత్ చిట్టి-శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బెల్టు షాపుల వల్ల యువత పెడదోవ పడుతున్నారని, కుటుంబాల్లో గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గారి పిలుపు మేరకు గ్రామాన్ని మద్యపాన రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు. ఇందుకు గ్రామ ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పూర్తి మద్దతు ప్రకటించారు. నేటి నుండి గ్రామంలో గుడుంబా తయారీగానీ, బెల్టు షాపుల నిర్వహణగానీ ఉండకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేసీఆర్ గారిపై విచారణకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణుల 'నల్ల బ్యాడ్జీల' ధర్నా

**నాంపల్లి, ఫిబ్రవరి 01 (వార్త వేదిక):**



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై రాష్ట్ర ప్రభుత్వం 'సిట్' (ూఃు) విచారణకు ఆదేశించడాన్ని నిరసిస్తూ ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్షతోనే మాజీ సీఎంపై విచారణలకు ఆదేశిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి కీలక హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తూ, ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమ కేసులు నమోదు చేయడం మానుకోవాలని, వెంటనే కేసీఆర్ గారిపై ఉన్న సిట్ విచారణను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మోత్కూరులో బారాస నిరసనలు. .



**మోత్కూరు : ఫిబ్రవరి 01( వార్తా వేదిక సూర్య)**

బారాస అధినేత. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టడాన్ని నిరసిస్తూ బారాస రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల వ్యాప్తంగా ఆదివారం బారాస నాయకులు రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాలల్లో కార్యకర్తలు, నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బారాస కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రధాన రహదారిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిట్, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్ష నాయకులను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అక్రమ విచారణలను పార్టీ కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు.. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు తెరలేపిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. .ఈ నిరసన కార్యక్రమాలల్లో మోత్కూరు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొనతం యాకుబ్ రెడ్డి స్థానిక నాయకులు దబ్బేటి రమేష్, మర్రి అనిల్ కుమార్, అన్నందాసు విద్యాసాగర్, మొరిగాల శ్రీను, పొన్నాల వెంకటేశ్వర్లు, మొరిగాల వెంకన్న, చౌగాని సత్యం గౌడ్ , పురుగుల మల్లయ్య, ఇటికాల కుమార్ పూజారి సైదులు గూడెపు ,పరమేశ్, బాబు మహాజన్ , వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పనకబండలో........ కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టడాన్ని నిరసిస్తూ మండలంలోని పనకబండలో. బారాస గ్రామశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిని తిరుమల్లేష్, లోతుకుంట అనిల్, నల్లపోగుల సతీష్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు భారత రాజ్యాంగం

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**




స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు భారత రాజ్యాంగం చాప కింది నీరులా విస్తరించడం చాలా ఆనందంగా ఉంది. ప్రజలలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించడానికి అధి కేవలం భారత రాజ్యాంగం పై అవగాహన ఉన్నప్పుడే సాధ్యమైనంతుందని స్ఫూర్తి ఆర్గనైజేషన్ భావించి 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికి భారత రాజ్యాంగం చేర్చాలని కొంత ఆర్థిక భారమైనప్పటికీ, సంకల్ప బలంతో ముందుకు తీసుక రావడం జరిగింది. 2025 నంబర్ 26 నుండి 2026 జనవరి 26 వరకు దాదాపు రెండు నెలల కాలంలో ఆర్గనైజేషన్ 76 మందికి రాజ్యాంగం పుస్తకం బహుకరిస్తే వారు మరో ఇద్దరికి తగ్గకుండా 760 కుటుంబాలకు చేర్చాలని తీసుకున్న లక్ష్యం అనుకున్న స్థాయిలో చేరుకోలేనప్పటికి ఇది తదనంతరం తీసుకున్న వారు కొనసాగించడం చాలా ఆనందంగా ఉంది. గత నెల అనగా డిసెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం జాయింట్ డైరెక్టర్ ఎన్. కృష్ణ వేణి మేడం,కీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదగిరి, ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు లు భారత రాజ్యాంగం పుస్తకం బహుకరించగా మేడం, తన భర్త ఎక్సైజ్ సిఐ కూసపాటి భరత్ భూషణ్ అన్న కి అందించారు. ఆర్గనైజేషన్ కండిషన్ మేరకు భరత్ భూషణ్ అన్న తెలంగాణ ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె. నవీన్ కుమార్,సార్ కీ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. ముకుందా రెడ్డి,సార్ కీ భరత్ భూషణ్ అన్న రాజ్యాంగం పుస్తకాలు బహుకరించారు. మొన్న సోదరుడు రాజు,ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ,అన్నకీ, గత ఆదివారం ఘట్కేసర్ లో అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమానికి వచ్చిన దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డిఐసిసిఐ జాతీయ అధ్యక్షుడి పద్మశ్రీ నర్ర రవి కుమార్, సార్ రికి, అలానే తెలంగాణ ట్రాన్స్ కో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కూరి శరభంద, అన్న కీ ఇవ్వగా ఆయన మరో ఇద్దరికి ఇవ్వడం, మేడ్చల్ తహసీల్దారు భూపాల్,అన్న కీ ఇవ్వగా ఆయన జిల్లా స్థాయి అధికారులకు ఇలా ఎంతో మంది ఉన్నత స్థానాలలో ఉన్నవారి రాజ్యాంగం చేరడంతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలకు రాజ్యాంగం అందించడం మా కెంతో సంతృప్తి కలిగిస్తుంది. ఇలా ఎంతో మంది రాజ్యాంగం పుస్తకాలు కావాలని కోరినప్పటికి పరిమితమైన నిధులతో ఇవ్వలేక పోయాము. కానీ ఈ కార్యక్రమాన్ని ఇంతటితో నిలిపి వేయకుండా డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన వారికి నేరుగా గానీ కొరియర్ ద్వారా గానీ అందించాలని ఆర్గనైజేషన్ సమాలోచన చేసుందని తెలియర్చుకుంటున్నారు. ఎందుకంటే ఇది ఆర్థిక భారంతో కూడుకున్నది కావున ఈ నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుక వెళ్లడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

కుంటోళ్ళ యాదయ్య
వ్యవస్థాపక అధ్యక్షుడు
స్ఫూర్తి ఆర్గనైజేషన్
9533497259

# మున్సిపల్ 1 వ వార్డు అభ్యర్థిగా మేడి నరేష్‌ను ఆశీర్వదించండి

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 01(వార్త వేదిక సూర్య)**






చిట్యాల మున్సిపాలిటీ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణాల పేదల బిడ్డగా, బహుజన వర్గాల బిడ్డగా చిట్యాల మున్సిపాలిటీ 1 వ వార్డు అభ్యర్థిగా మేడి నరేష్ పోటీచేస్తున్నానని తెలుపుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడైనా ప్రజా సమస్యల పట్ల పోరాడుతూనే ఉన్నానని, కాంగ్రెస్ లో పనిచేస్తే గుర్తించని నాయకత్వం, గుర్తించని పార్టీ నాకొద్దు అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అగ్రవర్ణాల, పేదల పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీ నా సొంతగూటికి చేరి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల, అగ్రవర్ణాల, పేదల పక్షాన కోట్లాడే అవకాశం మళ్లీ వచ్చిందనీ తెలియజేస్తూ ప్రాణం పోయేంత వరకు నీలి జెండా నీడలోనే నా ప్రయాణం ఉంటుందని, ఎంతటి స్థాయి ఉన్న నాయకులనైన నిలదీసే దమ్ము నా బహుజన సమాజం నాకు ఇచ్చింది. కాబట్టి ఎవరికి భయపడే పరిస్థితి ఉండదు. నా 1వ వార్డు ఓటరు మహాశయులకు అందరికీ పేరు పేరున విజ్ఞప్తి చేస్తున్నానని నాకు మీ అమూల్యమైన ఓటుని వేసి ఆశీర్వదించి అందరికీ సేవ చేసే అవకాశం ఒక్కసారి కల్పించగలరని ప్రార్థిస్తున్నాని మేడి నరేష్ అన్నారు. మన 1వ వార్డు అభివృద్ధి కోసం మీ అందరి పక్షాన కొట్లాడి అభివృద్ధి చేసే ధైర్యం నాకుంది అని ఆయన అన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రతి రోజు ప్రజాసమస్యల పై కోట్లాడి, పోరాడుతున్నానని తెలిపారు. బహుజన్ అంటేనే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల, అగ్రవర్ణాల పేదలు అని అర్థమని కాబట్టి బహుజన బిడ్డగా, మీ అందరి బిడ్డగా ముందుకొచ్చానని అన్నారు. గత పాలకుల నిర్యక్షం స్పష్టంగా ఉంది. కనీసం పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు లేవు. కాలనీలలో సీసీ కెమెరాలు లేవు. నీటి సమస్య, మంచినీటి సమస్య, చదువు కోసం పాఠశాల బిల్డింగ్ సరిగ్గా లేదు.పాఠశాల చుట్టూ డ్రైనేజీల దోమల సమస్య, 1 వ వార్డు లో అభివృద్ధి జరిగింది, వార్డు కు అభివృద్ధిలో భాగంగా తీసుకొచ్చింది కొత్తగా డ్రైనేజీ, డంపింగ్ యార్డ్ ఇది పాలకుల నిర్యక్షం. ప్రశ్నించే గొంతుగా, జర్నలిస్ట్ గా ఎప్పటికప్పుడు రాష్ట్రంలో ఉన్న సమస్యలు కూడా నిరతరం పోరాడుతున్నానని మీకు తెలుసు, ఎవరికి భయపడని ప్రశ్నించే గొంతుగా మేడి నరేష్ ను గుర్తిస్తారని కోరుతున్నాను అని మాట్లాడారు. మీ అందరిలో చిన్ననాటి నుండి పెరిగిన వాడిని, అనుక్షణం స్పందించే వాడిని, మీ బలహీన బిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి అని మనవి చేస్తున్నానని తెలిపారు.ఒక్క అవకాశం కల్పించగలరని ప్రార్థిస్తున్నాని 1 వ వార్డు అభ్యర్థి మేడి నరేష్ కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు మీ అమూల్యమైన ఓటుని వేసి ఆశీర్వదించి సేవచేసే అవకాశము కల్పించగలరని, ప్రార్థిస్తున్నాని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత. .

**మోత్కూరు: ఫిబ్రవరి 01 (వార్త వేదిక సూర్య )**



మండలంలోని పనకబండ గ్రామానికి నల్లపోగుల సోమయ్య ఇటీవల ఆకాల మృతిచెందారు. ఆయన ఆకాల మృతి పట్ల ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సంతాపం వ్యక్తం చేసింది. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ధర్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సూదగాని పాండు, వార్డు సభ్యులు బట్టు మత్స్యగిరి , స్థానిక నాయకులు నకిరేకంటి రామ నర్సయ్య, బత్తిని గోపాల్, లోతుకుంట దేగయ్య, బత్తిని శేఖర్, బుషిపాక భూపాల్, ఓర్సు శ్రీను, కారుపోతుల చంద్రయ్య, రాదరపు రమేష్, బత్తిని తిరుమలేష్, వడ్డేపల్లి ముత్తయ్య, వడ్డేపల్లి పరశురాములు, బత్తిని మహేష్ కారుపోతుల రాజు, జినుకల నవీన్, లోతుకుంట ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల చూపు..... ప్రజా ప్రతినిధి వైపు......

**సామాజిక సేవ కార్యక్రమాల నుంచి మున్సిపల్ బరిలో వెంకన్న.....**

**కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు అభ్యర్థిగా ముందుకు.......**

**మోత్కూరు: ఫిబ్రవరి 01 (వార్త వేదిక సూర్య )**



మోత్కూరు పట్టణానికి చెందిన సామాజిక (యువ )నాయకుడు పల్లెర్ల వెంకన్న సామాజిక సేవ కార్యక్రమాల నుండి ప్రజా ప్రతినిధి వైపు ముందుకు వస్తున్నారు. గత 4,5 ఏళ్ల నుంచి మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో యువతకు వినాయక, దుర్గామాత విగ్రహాలు, వెంకన్న ఇప్పించడంతోపాటు నవరాత్రులు జరుగుతున్న క్రమంలో దాదాపుగా అన్ని విగ్రహాల చోట అన్నదానాలు నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ఇటీవల అయ్యప్ప భక్తులకు 41 రోజు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. కరోనా సమయంలో అనేకమందికి మాస్కులు, నిత్యవసర సరుకులు అందిస్తూ, యువత ప్రజలకు మద్దతు పొందారు. మున్సిపల్ పరిధిలో ఉన్న దేవాలయాలకు ప్రజలు అడగగానే రంగులు, ఇప్పించడం తో పాటు అదనంగా ఇంకా ఏమైనా ఖర్చులున్నా కూడా వెంకన్న దాతగా నిలుస్తున్నారు. 1 వార్డులో బరిలో కౌన్సిలర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముందుకు వచ్చాడు. ఆ పార్టీ బీ పామ్ సైతం టికెట్ కన్ఫర్మేషన్ కావడంతో ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన వెంకన్న గుప్తా తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి 1వ, వార్డు కౌన్సిలర్ గెలిపిస్తే నీతి నిజాయితీగా పనిచేసి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. 1వ,వార్డు లో ఏలాంటి ఉన్న సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని ,మోత్కూరు మున్సిపల్ లోనే 1వ, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దని ఓటర్లకు అభ్యర్థిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనే గెలిపించాలి.శ్రీనివాస్ యాదవ్. .

**మోత్కూరు: ఫిబ్రవరి 01 (వార్తా వేదిక సూర్య )**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనే గెలిపించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆదివారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు కావొస్తున్నా బీసీలు రాజకీయంగా పూర్తిగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలక ప్రభుత్వాలు ఎన్నో మారుతున్నప్పటికీ బీసీలకు సరైన రాజకీయ ప్రాధాన్యం కల్పించడం లేదన్నారు. బీసీల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి తమ సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు కొయ్యలకారి జాహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో చేనేతకు మొండి చెయ్యి.....

**పాశికంటి లక్ష్మీ నర్సయ్య చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**మోత్కూరు: ఫిబ్రవరి 01 (వార్తా వేదిక సూర్య)**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత పరిశ్రమకు 500 కోట్లు కేటాయించవల్సి ఉండగా కేవలం 200 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య అన్నారు. ఆదివారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చేనేతవ్వ గతంలో యు.వై. స్కీం క్రింద మగ్గాల షెడ్ నిర్మాణాలకు , మార్కెటింగ్ ఇన్సెంట్ , మార్కెట్ లో వస్త్రాలు అమ్ముకునేటప్పుడు ఆ వస్త్రాలకు ఇన్సెంటివ్ ఇచ్చేవారని ప్రస్తుతం అలాంటి పథకాలు లేక చేనేత కార్మికులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్నటువంటి 15% నూలుపై అనేక షరతులు ఉండటంవల్ల దీనిపై ఆధారపడి 69 లక్షల మంది చేనేత కార్మికులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చేనేత రంగానికి బడ్జెట్ లో 200 కోట్ల నుండి 500 కోట్ల రూపాయలకు బడ్జెట్ రూపొందిచాలని , నోలుపై 15% జీఎస్టీ ఇతర ఆంక్షలు లేకుండా సబ్సిడీ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## సొంత నిధులతో బోరు వేయించిన 8 వ వార్డ్ నెంబర్ ఏర్పుల సరిత గణేష్

**మహేశ్వరం వార్తవేదిక సూర్య**



మహేశ్వరం మండల పరిధిలోని మాన్సన్ పల్లి గ్రామం 8వ వార్డ్ లో సొంత నిధులతో బోర్ వేయించిన వార్డ్ మెంబర్ ఏర్పుల సరితగణేష్, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చిన సరిత గణేష్, తన సొంత నిధులతో బోరు వేయడం జరిగింది. దాదాపు 250 అడుగుల లోతులో 3 ఇంచుల వరకు వాటర్ రావడంతో 8వ వార్డ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు , వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. ఏర్పుల గణేష్, దూల రాజు, సంగం యాదయ్య, ఏర్పుల జంగయ్య, సంఘం ఇస్తారు, ఎద్దు లక్ష్మణ్, కొండాని గణేష్, ఏర్పుల మైసయ్య, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ లో చేనేత రంగానికి అన్యాయం. .

**మోత్కూరు ఫిబ్రవరి 01 (వార్తా వేదిక సూర్య )**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనేత రంగానికి త్రీవ అన్యాయం చేసిందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. చేత జౌళి మంత్రుత శాఖకు 5272 కోట్లు కేటాయించినప్పటికీ . అందులో 200 కోట్లు మాత్రమే కేటాయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పవర్ లూమ్ రంగాలలో మార్కెట్ సౌకర్యాలు లేక జిఎస్టి భారంతో వస్త్రాలు అమ్మకపోవడం వల్ల కార్మికులను త్రీవంగ నష్టపోతున్నారని, ఈ పరిస్థితులల్లో చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వివరించడం తగదన్నారు. గత ఏడాది కూడా 200 కోట్లు మాత్రమే కేటాయించిందని చేనేతపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు సవితి తల్లి ప్రేమ చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను మరోమారు రూపొందించి 1000 కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు.

# శ్రీ రాజ రాజేశ్వరి కాలనీ ఫేస్.2 కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవం

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 01(వార్త వేదిక సూర్య)**



మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రాజ రాజేశ్వరి కాలనీ ఫేస్.2 కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసులు తమ స్వంత నిధులతో ఈ కమ్యూనిటి హాల్ నిర్మించుకోవడం జరిగింది అని అన్నారు. అలాగే మరో అదనపు అంతస్తు కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, కోసనం వెంకట్ రెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి, భాస్కర్ సాగర్, అనిల్ కుమార్ మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నాడు ఉద్యమ ఊపిరి.నేడు ఉనికికే ప్రమాదం!

**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**

**మహేశ్వరం వార్త వేదిక సూర్య**



ఒకనాటి జ్ఞాపకం నేటి ఆవేదననాడు ఉద్యమం నడవాలన్నా, సభలు నిర్వహించాలన్నా, జెండా ఎగరాలన్నా... చివరకు పార్టీ నిలబడాలన్నా నిధులు కావాలి. కానీ, ఆనాడు టిఆర్ఎస్ నాయకుల దగ్గర అక్రమంగా సంపాదించిన ఆస్తులు లేవు, తరతరాలు తిన్నా తరగని సంపదా లేదు.కోటీశ్వరులు అసలే లేరు. ?కేవలం గుండె నిండా తెలంగాణ ఆకాంక్ష తప్ప... చేతిలో పార్టీని నడపడానికి డబ్బులు లేని పరిస్థితి.అడుగడుగునా ఉద్యమాన్ని అడ్డుకునే కుట్రలు, తెలంగాణ ద్రోహుల ఎత్తుగడల నడుమ... నడిసముద్రంలో చుక్కాని లేని నావలా ఉద్యమ ప్రయాణం సాగింది. ఆ కటిక చీకటిలో చిరుదీపంలా పరిష్కారాలను వెతుక్కుంటూ పార్టీ నాయకులం ముందుకెళ్లాం.2002 జ్ఞాపకం 2002లో నేను టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయం అది. పార్టీని నడిపించడానికి, ఉద్యమాన్ని బతికించడానికి... "తెలంగాణ రావాలి-కావాలి" అని కోరుకునే సానుభూతిపరుల వద్ద పార్టీ ఆదేశం మేరకు కూలిపని చేసి, వారు ఉదారంగా ఇచ్చిన డబ్బులతో నిధులు సమకూర్చాం. నాటి ఉద్యమకారుల చెమట చుక్కలే పునాది రాళ్లుగా మారి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టాయి.నేటి దుస్థితికానీ, నేడు ఆ త్యాగాలన్నీ అభాసుపాలయ్యాయి. నాడు ఎవరైతే తెలంగాణను అడ్డుకున్నారో, నేడు వారే 1500 కోట్లతో కొన సాగుతున్న పార్టీని, అహంకార,అవినీతి అక్రమార్కులను తమ చేతిలో కీలుబొమ్మగా మార్చుకున్నారు మరి కొందరు పార్టీ లో చేరి. నాడు రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులనే అణచివేయడానికి నేడు ఆ డబ్బు ఒక ఆయుధంగా మారింది. కుట్రలకు, కుతంత్రాలకు అది కేంద్రబిందువు అయ్యింది.నాడు రక్తమోడితే... నేడు డబ్బు ఏరులై పారుతోంది. కానీ ఆత్మ మాత్రం చచ్చిపోతోంది. కప్పాటి పాండురంగారెడ్డి,

# పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర బడ్జెట్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

## వేతన జీవులకు లభించని ఆదాయ పన్ను ఊరట
## తెలంగాణ రాష్ట్ర అవసరాలకు చోటు దక్కని కేంద్రబడ్జెట్

**మహేశ్వరం వార్తవేదిక సూర్య**

కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా..నిర్మలమ్మ పద్దుయువత, మహిళలు, సాగు రంగాలను పట్టించుకోని కేంద్రంఎలక్ట్రిక్ వాహనాలు, ఉపాధి హామీని గాలికొదిలేసిన మోడీ సర్కార్ రోజువారీగా చిన్న ఉద్యోగాలు చేసే మధ్యతరగతి ప్రజలు ఆదాయపన్నుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అవన్నీ అడిఆశలు అయ్యాయని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

ఐటీ రిటర్న్స్ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మార్పులు చేస్తారని వేతన జీవులు ఆశపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీబీ జీరామ్ జీకి భారీగా నిధులు కేటాయిస్తారని భావించామని తెలిపారు. కనీసం పేదలకు రోజువారీ కూలీలను సైతం పెంచలేదని. రాష్ట్రాలపై పెనుభారం మోపారని కిచ్చెన్న తెలిపారు.కార్పొరేట్ వ్యవస్థలకు మేలు చేసేలా.. హైటెక్ బడ్జెట్ తప్పా... పేదల సంక్షేమానికి ఏమాత్రం బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదని విమర్శించారు.తెలంగాణకు రైల్వే లైన్లు, కోచ్ ఫ్యాక్టరీ, విమానాశ్రయాల అభివృద్ధి, భారత్ ఫ్యూచర్ సిటీ, మెట్రో కారిడార్, నిరుద్యోగం రూపు మాపేందుకు, ఉద్యోగ, ఉపాధి మార్గాలు, కొత్త జాతీయ రహదారులకు బడ్జెట్ లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవటం కాంగ్రెస్ ప్రభుత్వంపై వివక్ష చూపిందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పై కిచ్చెన్నగారు మండిపడ్డారు.యువత, మహిళ సంస్కరణలను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరించిందని లక్ష్మారెడ్డి ఆరోపించారు.తెలుగింటి ఆడపడుచు...9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా అంకెల గారడీ తప్పా... పేద, మధ్య తరగతి, రైతు, మహిళలకు ఒరిగింది ఏమీ లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కేంద్రబడ్జెట్ లో ఎలాంటి చర్యలు తీసుకోలేదని లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి విమర్శించారు.

# పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకుందాం - సిఐటియు

**నాంపల్లి ఫిబ్రవరి 01(వార్త వేదిక సూర్య)**



నలగొండ జిల్లా నాంపల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఈరోజు ఆదివారం సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది అని అన్నారు. ఒకవైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం అని మండిపడ్డారు నాలుగు లేబర్ కోడ్లు తో కార్మికుల్ని కట్టు బానిసలు చేసే విధంగా ఉన్నాయని అన్నారు ఈ లేబర్ కోడ్లతో కార్మిక సంఘాలు పెట్టే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు సమ్మె చేసే హక్కులు, పై ఉక్కు పాదం మోపారు ఉద్యోగ భద్రత పట్ల యజమాన్యాలకు ఉన్న అన్ని బాధ్యతలను తొలగించారు కోర్ యాక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్టు కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేశారు. ఈ విధానాల వల్ల పెట్టుబడిదారులకు అనేక రెట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది బిజెపి సర్కారు అని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్య సమరశిల పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకుందాం - సిఐటియు

**దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కండి సిఐటియు పిలుపు**

**నాంపల్లి ఫిబ్రవరి 01(వార్త వేదిక సూర్య)**



నలగొండ జిల్లా నాంపల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఈరోజు ఆదివారం సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది అని అన్నారు. ఒకవైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం అని మండిపడ్డారు నాలుగు లేబర్ కోడ్లు తో కార్మికుల్ని కట్టు బానిసలు చేసే విధంగా ఉన్నాయని అన్నారు ఈ లేబర్ కోడ్లతో కార్మిక సంఘాలు పెట్టే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు సమ్మె చేసే హక్కులు, పై ఉక్కు పాదం మోపారు ఉద్యోగ భద్రత పట్ల యజమాన్యాలకు ఉన్న అన్ని బాధ్యతలను తొలగించారు కోర్ యాక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్టు కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేశారు. ఈ విధానాల వల్ల పెట్టుబడిదారులకు అనేక రెట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది బిజెపి సర్కారు అని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్య సమరశిల పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు సమన్వయ కమిటీ ప్రకటించారు కన్వీనర్ గా రేవళి శివ, కో కన్వీనర్ గా దండిగా ఏడుకొండలు, ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య ఆశా వర్కర్స్ యూనియన్ రేవెల్లి అనిత, జిపి కార్మికులు భూతం రమేష్, వెంకటయ్య, యాదయ్య మహేష్ సత్తయ్య విజయ్ కుమార్ శంకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మిలీనియం పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు



**మహేశ్వరం వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండలం తుక్కుగూడ లో మిలీనియం పాఠశాలలో వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులందరూ వారి యొక్క సృజనాత్మకత రంగంలో మరో కోణాన్ని ప్రదర్శించారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు ప్రతి ఒక్క విద్యార్థి ఆట పాట నృత్యాలతో ప్రాంగణాన్ని అలరింపజేశారు. అక్కడికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులందరూ పిల్లల యొక్క ఆటపాటలను చూసి ఆనందంతో మైమరిచిపోయారు. నర్సరీ పిల్లలు వారి చిన్నచిన్న మాటలతో పద్యాలు , బుడిబుడి నడకలతో నృత్యాలు చాలా చక్కగా చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ విమల, మాట్లాడుతూ పిల్లలందరికీ చదువుతోపాటు ఆటపాటలు కూడా ముఖ్యమని మిలీనియం పాఠశాల అన్ని రంగాలలోనూ పిల్లలను ముందు ఉంచాలన్నదే వారి యొక్క ఉద్దేశమని తమ మాటలలో తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల పిల్లల్లో ఉన్న సృజనాత్మక విలువలు బయటికి వస్తాయని తెలిపారు. ప్రతి సంవత్సరం మా పాఠశాల ఇలాంటి కార్యక్రమాలు జరుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్మీనర్సింహ్మా వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాలు.

**మోత్కూరు ; ఫిబ్రవరి 01 (వార్త వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం నాడు నిర్వహించిన ఈ వేడుకలు కన్నుల పండుగగా కొనసాగాయి. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్వామి వార్ల కళ్యాణోత్సవాలకు సకల వసతులతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్తంగా స్వామి వార్ల కళ్యాణ వంతును పూర్తి చేశారు. ఈ మనోహరమైన ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ నిర్వాహకులు కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.. .

# కుష్ఠువ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు




**నల్లగొండ , ఫిబ్రవరి 1(వార్తా వేదిక సూర్య )**

కుష్ఠువ్యాధి నిర్మూలన పక్షోత్సవాల సందర్భం గా నల్గొండ లోని శాంతినగర్ లెప్రసీ కాలనీ లో కుష్ఠువ్యాధి పై అవగాహన కల్పించారు.అసోషియేషన్ పీపుల్ ఎఫెక్టడ్ బై లెప్రసీ ఇండియా కోఆర్డినేటర్,సొసైటీ ఆఫ్ లెప్రసీ ఎపెక్టెడ్ బయ్ లెప్రసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనియాద రమేష్ ఆధ్వర్యం లో కుష్ఠు వ్యాధి అంటు వ్యాధి కాదని, సమాజం లో వివక్షత చూపరాదని, తొలిదశలో గుర్తిస్తే అంగవైకల్యం రాదని చర్చించారు. వారికి కావల్సిన సహాయ సహకారాలు అందజేస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో కాలనీ పెద్దలు సి హెచ్ నాగేష్, స్వరూప, పద్మ, రాజారెడ్డి, వెంకటేశు తదితరులు పాల్గొని జయప్రదం చేసారు.

# కొండమల్లేపల్లి పశువుల సంతలో పర్యటించిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి

**దేవరకొండ ఫిబ్రవరి 1 ( వార్త వేదిక సూర్య):-**



కొండమల్లేపల్లి పట్టణం లో ఆదివారం నాడు పశువుల సంతలో సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పర్యటించారు. పశువులకు సంతలో ఎలాంటి అంతరాయం లేకుండా కావలసిన వాటర్ సంపులు, పశువుల రాకపోకలకు ప్లాట్ ఫామ్ నిర్మించాలని కాంట్రాక్టర్స్ కి చెప్పడం జరిగింది. పర్యటనలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, వార్డు మెంబర్ వస్కుల స్వప్న శ్రీను, సంత కాంట్రాక్టర్ శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగడిపేటలో రాజకీయ ఉద్రిక్తతలు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**దేవరకొండ ఫిబ్రవరి 1 ( వార్త వేదిక సూర్య ):-**

దేవరకొండ నియోజకవర్గం లోని పెద్ద ఆడిచర్లపల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్డులో బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన దిష్టిబొమ్మ దహనం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సందర్భంగా పోలీసులు-- బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి.ఈ సందర్భంగా ఉమ్మడి పీఏపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యెలుగురి వల్లపురెడ్డి మాట్లాడుతూ,కేసీఆర్‌పై కక్షపూరిత రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ ఊరుకునేది ప్రసక్తి లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.తెలంగాణ సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన నాయకుడిపై రాజకీయ కక్షతో చర్యలు చేపడితే, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పీఏ పల్లి మండల సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో అంగడిపేట ఎక్స్ రెండు వద్ద హోరెత్తించారు

# నల్లబ్యాడ్జీలతో రోడ్డుపై బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**గట్టుప్పల.ఫ్రిబ్రవరి.1 వార్త వేదిక సూర్య:**



ఉద్యమనేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను విచారణ పేరుతో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మండల చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నాలు చేపట్టారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా రేవంత్ రెడ్డి సారాధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కెసిఆర్ ను వేధిస్తుందని, వారిని అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు సృష్టించి ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన చర్య పాటుపడుతుందని అన్నారు.రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి శంకర్, గౌరిగే సత్తయ్య బాలం నరసింహ, ఐతరాజు హనుమంతు, పున్న కిషోర్, చిలుకూరి అంజయ్య, తిరందాస్ ఆనంద్, దోర్నాల అమరేందర్,జూలూరు పురుషోత్తం, బావండ్ల శ్రీను, గంజి కృష్ణయ్య, పెదగాని శ్రీనివాస్, గజవెల్లి లక్ష్మయ్య, అందే రామచందర్, నేలంటి వెంకటేశం, బిపిఎల్ గౌడ్, వావిళ్ళ వెంకటేశం, జలాలుద్దీన్, పిషికే రాంబాబు, చిలువేరు అయోధ్య, చెరుపల్లి నాగేష్ ,నేలాంటి వెంకటేశం మాధగని సందీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్వి మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థి అధ్యక్షులు నవీన్ అరెస్టు

**నల్లగొండ , ఫిబ్రవరి 1 (వార్తా వేదిక సూర్య )**




మహాత్మా గాంధీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద బిఆర్ఎస్వి అధ్యక్షులు నవీన్ ను నార్కట్పల్లి పోలీసులు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సమయంలో ఈ అరెస్టులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. ప్రశ్నించే హక్కు విద్యార్థుల హక్కు దాన్ని అణచివేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. యూనివర్సిటీ ప్రాంగణంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన భయాన్ని బయటపెట్టుకుంది.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రెస్ మీట్ కు సిపిఐ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు..



**భువనగిరి/వార్త వేదిక సూర్య**

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం భువనగిరి లోని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకోవడానికి నాతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి గారితో పలుదాఫల చర్చలు జరిపినప్పటికీ భువనగిరిలో 35 కౌన్సిల్ సీట్లో ఒక్క వార్డు కూడా కేటాయించకుండా కేవలం ఒక కోఆప్షన్ తోనే సరిపెట్టుకోమని అనడం వల్ల ఆ పార్టీతో పొత్తు కుదరలేదు అందువల్ల మేము సిపిఐ పార్టీ భువనగిరి లో కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయడం లేదు. భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ కు మా పార్టీకి సంబంధం లేదు దాన్ని మేము ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడ చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి చింతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఏం 9 న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన పెద్దబావి సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు ముదిరాజ్

**యాదాద్రి భువనగిరి/ వార్త వేధిక సూర్య:-**



ఆర్ ఏం 9 న్యూస్ , బహుజన 99 టివి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మోటకొండూరు మండలం పెద్దబావి (శాకంపల్లి) గ్రామ సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సంస్థలు ప్రజల వైపు ఉండాలని వారి సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏం 9 న్యూస్ ప్రతినిధి గుర్రాల నాగరాజు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... పోచంపల్లి ని అభివృద్ధి చేస్తా

## 12వ వార్డు అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 1 ( వార్త వేదిక సూర్య )**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే పోచంపల్లి ని అభివృద్ధి చేస్తానని 12వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం పట్టణ కేంద్రంలోని 12 వార్డులో ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరిస్తామని తెలిపారు. వార్డుల్లో ప్రజలు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు కడవేరు వెంకటేశం, వేముల ఆనంద్, గంజి యుగంధర్, గోలి యాదగిరి , బిజిలి కుమార్ , గుండు వెంకటేశం, సీత పాండు, బిట్ల గణేష్, భారత హరిశంకర్ పెండెం కైలాసం, భోగ గణేష్, తదితరులు పాల్గొన్నారు.




















# ఇది మన చాయ్ టీ స్టాల్ ప్రారంభం

**వలిగొండ :ఫిబ్రవరి 1(వార్తా వేదిక సూర్య)**

వలిగొండ పట్టణ కేంద్రంలో ఎత్తరి చందు, బెల్లంకొండ పవన్ ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పబడిన ఇది మన చాయ్ టీ స్టాల్ ను ఆదివారం ఏడవ వార్డు మెంబర్ గొలుసుల శాంతి నరసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు మెంబర్ బత్తిని చిన్ననగేష్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ బాబా, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎగే మల్లేశం, విద్యా కమిటీ చైర్మన్ బత్తిని కుమార్ గౌడ్, మత్స్య కార్మిక సంఘం మాజీ కోశాధికారి మాటూరి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.















# తరాల విజ్ఞాన గని.. మన చాడ బడికి 130 ఏళ్ల ఘన చరిత్ర

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:-**

**చాడ బడిలో అక్షర సంబరం..**

**130వ వార్షికోత్సవ వేడుకలు ఘనం**

**మూడు శతాబ్దాల అక్షర సాక్షి.. వైభవంగా చాడ పాఠశాల వార్షికోత్సవం**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**పాల్గొన్న అన్ని బ్యాచ్ ల విద్యార్థులు**

130 ఏళ్ల క్రితం నాటిన ఈ విద్యా మొక్క, నేడు ఎంతో మందిని మేధావులుగా తీర్చిదిద్ది మహావృక్షమై నిలిచింది. చాడ గ్రామ చరిత్రలో ఈ పాఠశాల ఒక మకుటం. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యంత పురాతన చరిత్ర కలిగిన చాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 130 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అంతా పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది

**పాఠశాల ఒక దేవాలయం - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

చాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 130 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాల్లో నివసించే ఎంతోమంది విద్యార్థులకు అక్షరజ్ఞానాన్ని అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఈ పాఠశాల ఒక అక్షర దేవాలయమని కొనియాడారు. చాడ గ్రామం బౌద్ధ చారిత్రక అనావశేషాలు కలిగి ఉన్న గొప్ప చారిత్రక గ్రామమని ఆయన పేర్కొన్నారు.

**పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం డీఈఓ సత్యనారాయణ**

జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కె. సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఆయన అన్నారు. ముఖ్యంగా పాఠశాల కోసం ఎలక్ట్రిక్ కేబుల్, బోర్ మోటార్, కంప్యూటర్, ప్రొజెక్టర్, విద్యార్థుల కోసం బెంచీలు, కళావేదిక నిర్మాణం, పాఠశాల భవనానికి ఆకర్షణీయమైన రంగులతో కూడిన చిత్రాలు వేయించి కొత్త శోభను తీసుకురావడం అభినందనీయమని అన్నారు.

**ఘనంగా సన్మానాలు - సాంస్కృతిక ప్రదర్శనలు**

ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను, ఉపాధ్యాయులను మరియు ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ లిమిటెడ్ ఎండీ టీవీ చౌదరి, ఎస్ఐ డి. అశోక్, జెక్క రోషిరెడ్డి, బేతి వెంకటేశ్వర్లు, సిగ విజయ్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ భూమయ్య, యాదిరెడ్డి, సర్పంచ్ లు నగేష్, వెంకట్ రెడ్డి, మదర గౌడ్, బాలరాజు గౌడ్, మల్లేష్ మరియు ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి ... ప్రజా సేవకురాలిగా పనిచేస్తా...

## 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సురపల్లి రాధిక రమేష్



**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 1 (వార్త వేదిక సూర్య )**



తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే వార్డ్ అభివృద్ధికి ప్రజా సేవకురాలిగా కృషి చేస్తానని 13 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సురపల్లి రాధిక రమేష్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ఇంటింటికి ముమ్మరంగా ప్రచారం చేశారు . కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. గతంలో కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయానని, తనకు అవకాశం కల్పిస్తే ప్రజా సేవకుడిగా పని చేస్తానని అన్నారు. అభివృద్ధిలో వార్డును ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు ఉప్పలయ్య, బోడిగే లింగం గౌడ్, మక్తాల నరసింహ, కొంక భాను , ఎ రవ నీలమ్మ , పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్స్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.

తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..




మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కువసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను



ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.








# వండిన తర్వాత మాత్రమే తినాలి..

పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..






పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పౌడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే ఉంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..





చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్స్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కొని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.

# నెక్స్ట్ మూవీ..





టాలీవుడ్ ఊర మాస్ సినిమాల స్పెషలిస్ట్ డైరెక్టర్ బోయ పాటి శ్రీను. కెరీర్ ప్రారంభం నుంచీ తనదైన పంథాలో సినిమాలు చేస్తూ వస్తున్నారు. ఆ విధం గానే ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్నారు. కొన్ని డిజాస్టర్లు కూడా చవిచూశారు. చివరగా ఆయన్నుంచి వచ్చిన 'అఖండ 2: తాండవం' చిత్రం ఆశించిన స్థాయిలో వసూళ్లను రాబట్టలేకపోయింది. దీంతో బోయపాటి నెక్స్ట్ మూవీ ఏంటి? ఏ హీరో డేట్స్ ఇస్తాడు? అనే చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్శకుడి తదుపరి ప్రాజెక్ట్ పై ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

ఇప్పటి వరకూ తెలుగు ప్రేక్షకులకు తన మాస్ ఏంటో చూపించిన బోయపాటి శ్రీను.. ఇప్పుడు తన రూటు మార్చి బాలీవుడ్ వైపు అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది. బాక్సాఫీస్ దగ్గర మాస్ మసాలా యాక్షన్ తో సెన్సేషన్ క్రియేట్ చేసే బోయపాటి.. త్వరలోనే ఒక భారీ హిందీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన ఇటీవలే ముంబైలో బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణవీర్ సింగ్ను కలిశారనే వార్త ఇప్పుడు చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.

బోయపాటి శ్రీను సినిమాలు అంటేనే ఒళ్ళు గగుర్పొడిచే యాక్షన్ సన్నివేశాలు, హై-వోల్టేజ్ మాస్ ఎలిమెంట్స్ ఉంటాయి. గతంలో ఆయన తీసిన తెలుగు చిత్రాలకు ఉత్తరాదిలో కూడా మంచి ఆదరణ లభించింది. యూట్యూబ్ లో ఆయన హిందీ డబ్బింగ్ సినిమాలకు మిలియన్ల వ్యూస్ వస్తుంటాయి. ఇప్పుడు రణవీర్ సింగ్‌తో ఒకవేళ ఆయన సినిమా చేస్తే, పాన్ ఇండియా అప్పీల్ ఉన్న ఊరమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేసే అవకాశం ఉంది. రణవీర్ ఎనర్జీకి, బోయపాటి మార్క్ ఎలివేషన్స్ తోడైతే వెండితెరపై పూనకాలు రావడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

కాకపోతే రణవీర్ సింగ్‌తో బోయపాటి శ్రీను ప్రాజెక్ట్ గురించి ఎలాంటి అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. మనకందిన సమాచారం ప్రకారం, బోయపాటి ఇటీవల ముంబై వెళ్లి రణవీర్ సింగ్‌ను కలిసి ఒక పవర్ ఫుల్ కథను వినిపించారట. ఇది హీరోకి నచ్చి, ప్రాజెక్ట్ ఫైనల్ అయితే మాత్రం బోయపాటికి పెద్ద అవకాశం దొరికినట్లే అని చెప్పాలి. రణవీర్ 'దురంధర్' వంటి భారీ బ్లాక్ బస్టర్ తో మంచి జోరు మీద ఉండటంతో, ఈ కాంబినేషన్ కుదిరితే బాలీవుడ్ రికార్డులు తిరగరాయడం పక్కా అనే కామెంట్స్ వస్తున్నాయి.

# బాక్సాఫీస్ యుద్ధమే



టాలీవుడ్ బాక్సాఫీస్ చరిత్రలో స్టార్‌డమ్‌తో పాటు పోటీని దశాబ్దాలుగా కొనసాగిస్తూ వస్తోన్న హీరోలుగా మెగాస్టార్ చిరంజీవి , నటసింహ నందమూరి బాలకృష్ణ ప్రత్యేక గుర్తింపు పొందారు. వీరిద్దరి సినిమాలు విడుదలైన ప్రతీసారి అభిమానుల్లో సహజంగానే పోలికలు, చర్చలు, అంచనాలు మొదలవుతాయి. ఒక దశలో చిరంజీవి పైచేయి సాధిస్తే, మరో దశలో బాలకృష్ణ తన మార్క్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వీరిద్దరి మధ్య ఉన్న పోటీ ఆరోగ్యకరమైనదే అయినా, గతంలో అభిమానుల మధ్య మాటల యుద్ధాలు, వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఇద్దరి సినిమాలు పోటీపడితే ఆ రేంజ్ వేరే స్థాయిలో ఉంటుందన్నది తెలుగు సినీ ప్రేక్షకుల అభిప్రాయం. గతంలోనూ సంక్రాంతికి చిరు--బాలయ్య సినిమాలు బరిలోకి దిగిన సందర్భాలు ఉండటం వల్లే ఈ పోటీకి మరింత వెయిట్ వచ్చింది.

ఇప్పుడు మళ్లీ అదే తరహా ఆసక్తికరమైన చర్చ టాలీవుడ్‌లో నడుస్తోంది. చిరంజీవి, బాలకృష్ణ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్ నేపథ్య కథల్లో నటిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం గ్యాంగ్‌స్టర్ జానర్‌లో రూపొందనుందట. మాస్ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని పవర్‌ఫుల్ క్యారెక్టర్‌తో చిరును చూపించబోతున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'కాకా' అనే టైటిల్ పరిశీలనలో ఉందన్న టాక్ కూడా ఈ వార్తలకి ఊతమిస్తున్నాయి. ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తూ, సంక్రాంతి కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. చిరంజీవిని మళ్లీ ఫుల్ మాస్ అవతార్‌లో చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అదే సమయంలో నటసింహ బాలకృష్ణ కూడా గ్యాంగ్‌స్టర్ కథతోనే ప్రేక్షకుల ముందుకు రానున్నారని వినిపిస్తోంది. 'వీరసింహారెడ్డి' తర్వాత దర్శకుడు గోపీచంద్ మలినేనితో మరోసారి జట్టు కట్టేందుకు బాలయ్య సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్టు ముందుగా పౌరాణిక కథతో మొదలుకాగా బడ్జెట్ పరిమితుల వల్ల ఈ కథని పక్కన పెట్టి మరో కథతో బరిలోకి దిగుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో బాలకృష్ణ పాత్ర మరింత రఫ్ అండ్ టఫ్‌గా, పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా ఉంటుందని అంటున్నారు. బాలయ్యకు మాస్ ఇమేజ్ ఉన్న నేపథ్యంలో, గోపీచంద్ మలినేని స్క్రీన్‌పై ఆయనను ఏ స్థాయిలో చూపిస్తారోనన్న ఆసక్తి అభిమానుల్లో ఉంది.



# ఆవేదన



అందం కంటే అభినయానికి ప్రాధాన్యం ఇచ్చే నటీమణిగా ఐశ్వర్యా రాజేశ్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. చెన్నైలో జన్మించి, తమిళ చిత్రసీమలో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించిన ఐశ్వర్య, పాత్ర ప్రాధాన్యం ఉన్న కథలకే ఎక్కువగా ఓటు వేస్తూ ముందుకెళ్లారు. గ్లామర్ హీరొయిన్ అనే ముద్రకు దూరంగా, సహజ నటనతో ప్రేక్షకులను మెప్పించగల నటిగా ఆమెకు గుర్తింపు వచ్చింది.

కోలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్న ఐశ్వర్య, 'కనా' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. అదే సినిమాను తెలుగులో 'కౌసల్య కృష్ణమూర్తి'గా రీమేక్ చేయడంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తొలి సినిమాతోనే నటిగా తన సత్తా చూపించిన ఆమెకు, ఆ తర్వాత 'వరల్డ్ ఫేమస్ లవర్', 'టక్ జగదీష్' వంటి చిత్రాల్లో అవకాశాలు లభించాయి. అయితే, ఇవి పెద్ద కమర్షియల్ హిట్స్‌గా నిలవకపోవడంతో ఆమెకు మాస్ రేంజ్‌లో గుర్తింపు రావడానికి కొంత సమయం పట్టింది. అయినా సరే, పాత్ర ప్రాధాన్యం ఉన్న సినిమాలనే ఎంచుకుంటూ ఐశ్వర్య తన ప్రయాణాన్ని కొనసాగించారు.ఆ లోటును పూడ్చింది మాత్రం ' సంక్రాంతికి వస్తున్నాం '. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ చిత్రంలో భాగ్యలక్ష్మి అనే పాత్రలో ఐశ్వర్య జీవించిన తీరు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.

భార్యగా, కుటుంబ బాధ్యతలు మోస్తూ, భర్తకు అండగా నిలిచే పాత్రను ఎంతో సహజంగా ఆమె పోషించారు. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మాత్రమే కాకుండా విమర్శకుల నుంచి కూడా మంచి ప్రశంసలు లభించాయి. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లతో బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో, ఐశ్వర్య కెరీర్ పూర్తిగా మారిపోతుందని సినీ వర్గాల్లో చర్చ జరిగింది. ఇకపై పెద్ద హీరోల సినిమాల్లో వరుస అవకాశాలు వస్తాయని భావించారు. కానీ, ఆ అంచనాలు వాస్తవంగా మారలేదు. 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి పెద్ద హిట్ తర్వాత కూడా అగ్ర హీరోల సినిమాల నుంచి పెద్దగా ఆఫర్లు రాకపోవడంపై ఐశ్వర్య తాజాగా ఓ ఇంటర్వ్యూ లో తన ఆవేదనను వ్యక్తం చేశారు.

ఆ సినిమా తర్వాత తనకు మరిన్ని అవకాశాలు వస్తాయని, పెద్ద చిత్రాల్లో నటించే ఛాన్స్ లభిస్తుందని ఆశించానని తెలిపారు. కానీ, 'హీరోయిన్‌గా ఐశ్వర్య చేయగలదా?' అనే సందేహం టాలీవుడ్ దర్శకులు, హీరోలలో ఉందేమోనని ఆమె అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, తన వద్దకు వచ్చిన కథాబలమున్న సినిమాలతో తాను సంతోషంగా ఉన్నానని చెప్పారు.

# డబుల్ డోస్!!





టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. లేటెస్టుగా ఆయన ఖాతాలో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా రూపంలో మరో సక్సెస్ వచ్చి చేరింది. మెగాస్టార్ చిరంజీవి, నయనతార హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా రూ.360 పైగా కలెక్షన్స్ రాబట్టింది. దీంతో అనిల్ రావిపూడి నెక్స్ట్ మూవీపై ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. సంక్రాంతి సీజన్ లో నాలుగు బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టిన అనిల్ రావిపూడి.. వచ్చే ఏడాది సంక్రాంతికి మరో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. తన తదుపరి సినిమా కోసం ఇప్పటికే ఒక ఐడియా క్రాక్ అయిందని అనిల్ ఇటీవల స్వయంగా వెల్లడించారు. ఈసారి సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ నుంచే ఒక విచిత్రమైన జర్నీ స్టార్ట్ కాబోతోందని, వామ్మో వీడెంట్రా బాబూ అంటారని చెప్పారు. కచ్చితంగా మరో మ్యాజిక్ జరగబోతోందని, టైటిలే విచిత్రంగా ఉంటుందని, త్వరలోనే అనౌన్స్ చేస్తానని తెలిపారు. కానీ ఏ హీరోతో చేస్తారనేది అనిల్ రివీల్ చెయ్యలేదు.

సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, అనిల్ రావిపూడి తన నెక్స్ట్ మూవీ కోసం వెంకటేష్ తో మరోసారి చేతులు కలపబోతున్నారని తెలుస్తోంది. వీరిద్దరి కాంబోలో ఇప్పటికే F 2, F3, 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి నాలుగు చిత్రాలు వచ్చాయి. ఈ హిట్ కాంబినేషన్ లో ఐదో సినిమా రాబోతోందని తెలుస్తోంది. మళ్లీ సంక్రాంతినే టార్గెట్ గా పెట్టుకొని స్క్రిప్ట్ రెడీ చేసుకొని, సెట్స్ మీదకు తీసుకెళ్లేలా పాన్ చేసుకుంటున్నారట. తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఈ ప్రాజెక్ట్ గురించి మరో ఆసక్తికరమైన విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. లేటెస్టుగా ఆయన ఖాతాలో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా రూపంలో అనిల్ రావిపూడి-వెంకటేష్ కాంబోలో తెరకెక్కబోయే సినిమాలో మరో హీరో కూడా ఉంటాడని టాక్ నడుస్తోంది. అందు కోసం తమిళ హీరో కార్తీ, మలయాళ హీరో ఫహాద్ ఫాజిల్ పేర్లని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు దగ్గుబాటి రానా పేరు కూడా వినిపిస్తోంది. ఇప్పటికైతే ఇవన్నీ గాసిప్స్ మాత్రమే. త్వరలోనే అన్ని విషయాలను అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి.

# ఫస్ట్ లుక్



దివంగత సూపర్ స్టార్ కృష్ణ మనుమడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ హీరోగా శ్రీనివాస మంగాపురం సినిమాతో ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాతో బాలీవుడ్ స్టార్ కిడ్ ప్రజంట్ యూత్ హార్ట్ త్రోబ్ రషా తడాని హీరోయిన్‌గా టాలీ వుఢ్‌లో అరంగేట్రం చేస్తోంది. వైజయంతీ మూవీస్ అశ్వినీదత్, ఆనంది ఆర్ట్స్ జెమినీ కిరణ్ సంయు క్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా జీవీ ప్రకాశ్ సంగీతం సమకూరుస్తున్నాడు.ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్, హీరో ఫస్ట్‌లుక్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేయగా తాజాగా సినిమాలో మంగ పాత్ర పోషిస్తున్న కథానాయిక రషా ఫస్ట్ లుక్ రివీల్ చేస్తూ వీడియో గ్లిమ్స్ రిలీజ్ చేశారు.

ఓ పూల తోటలో అచ్చ తెలుగమ్మాయి వేషధారణలో రషా లుక్ అదిరింది. కోటి మంది దేవతలు నా పక్కనుండి వెళు _న్నా...నేను మాత్రం నిన్నే చూస్తూ ఉంటా.. అని శ్రీను చెబుతున్నట్లు నోట్ పెట్టారు. అంతేగాక బ్యాగ్రౌండ్‌లో వచ్చే విజిల్ సౌండ్ హైలెట్‌గా ఉంది. ఈ సినిమా సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మే నెలలో విడుదలవుతుందని తెలుస్తోంది.

# మరో పాట



యాక్షన్ కింగ్ అర్జున్ తన కూతురు ఐశ్వర్యను హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం సీతా పయనం ఈ సినిమాతో కన్నడ స్టార్ ఉపేంద్ర అన్న కుమారుడు నిరంజన్ హీరోగా ఎంట్రీ ఇస్తు న్నాడు. అర్జున్ స్వయంగా సినిమాను నిర్మించ డంతో పాటు దర్శకత్వం వహి స్తుండడం విశేషం. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఆ సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లకు రానుంది. కాగా ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన టీజర్, పాటలు ఒకదాన్ని మించి మరోటి విజయం సాధించడమే

గాక సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా పయపమే పయనమే అంటూ సాగే సెన్సిబుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు కాసర్ల శ్యాం సాహిత్యం అందించగా స్వీయ సంగీతంలో అనూప్ రూబెన్స్ మరో సింగర్ సత్య ప్రకాశ్‌తో కలిసి ఆలపించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY,and Printed at SURYADIGITALPRINTERS,H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI No: TGTEL/25/A0305,Cell:9985389183. Email Id:vaarthavedhikasurya2025@gmail.com